Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 88 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 7 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఎన్నికల ప్రక్రియ సరళం.. శాంతిభద్రతలపై డేగకన్ను




**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈసారి ఎన్నికల ప్రక్రియ మరింత సరళంగా ఉంటుందని చెప్పింది. శాంతిభద్రతలపై పూర్తి దృష్టి పెట్టామని తెలిపింది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఈసీ జ్ఞానేష్ కమార్ మాట్లాడుతూ, రెండు దశల్లో పోలింగ్ జరుగుతుందని చెప్పారు. నవంబర్ 6న తొలి విడత పోలింగ్, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. నవంబర్ 14న కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 22 లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో మొత్తం 7.24 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 3 కోట్ల 92 లక్షల మంది పురుష ఓటర్లు, 3 కోట్ల 50 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నట్టు వివరించారు. ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని, నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా ఓటర్ జాబితాలో మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ మొబైల్ డిపాజిట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో హింసను, ఓటర్లు, అభ్యర్థులను బెదిరించడాన్ని ఏమాత్రం సహించేది లేదని, ఈ మేరకు ప్రభుత్వ యంత్రాంగానికి కఠిన ఆదేశాలిచ్చామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర వేదికలపై నకలీ వార్తలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. 243 మంది సభ్యుల ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. ఈసారి కూడా ప్రధాన పోటీ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే, ఆర్జేడీ తేజస్వి సారథ్యంలోని మహా ఘట్ బంధన్ మధ్యనే ఉంది.

## స్వచ్ఛాంధ్ర నా బాధ్యత : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**విజయవాడ, (రాజధాని వార్తలు):** స్వచ్ఛత కోరుకునే ప్రతి ఒక్కరూ సేవకులు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పారిశుద్ధ్య పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పరిశుద్ధ కార్మికులే నిజమైన దేశభక్తులు అని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్న చిన్నచూపు చూడొద్దని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛత అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు అవార్డులు ప్రదానం చేశారు. 69 రాష్ట్ర స్థాయి, 1257 జిల్లా స్థాయి అవార్డుల విజేతలకు చంద్రబాబు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛంధ సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. పారిశుద్ధ్యం కనపడితే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ ఏ విధంగా ఉండాలి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కమిటీ ఏర్పాటు చేశారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. కంగ్రాట్స్ నారాయణ అంటూ సభాముఖంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు, మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించారు. గతేడాది అక్టోబర్ 2కు రాష్ట్రంలో 85 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ పేరుకుపోయి ఉందని గుర్తు చేశారు. ఏం చేస్తారో తెలియదు.. కానీ వచ్చే అక్టోబర్ 2కు మాత్రం చెత్త పూర్తిగా ఎత్తేయాల్సిందే.. ఎలా ఊడుస్తారో ఊడ్చుకోమన్నానని చెప్పినట్లు చంద్రబాబు గుర్తు చేశారు. ధృడ సంకల్పంతో పనిచేసిన నారాయణకు అభినందనలు అంటూ.. ప్రశంసలు కురిపించారు. ఈ అక్టోబర్ 2 కంటే 15 రోజుల ముందుగానే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్తను విజయవంతంగా తొలగించారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారధి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, పలువురు ఉన్నతాధికారులు, తదితరులు హాజరయ్యారు.

## తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపుల కలకలం




**తిరుపతి, (రాజధాని వార్తలు):** నగరంలో మరోసారి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపింది. తిరుపతి ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలోనూ తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితోపాటు తిరుమలనూ అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు..? ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా..? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకం : పవన్ కల్యాణ్

**చింతామణి, (రాజధాని వార్తలు):** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు.

**గోపాలగౌడ నిదర్శనం..**

గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు పవన్. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి భారీగా తరలివచ్చారు అభిమానులు, ప్రజలు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు పవన్ కల్యాణ్. ఈ సందర్భగా ఆయన ప్రసంగించారు. పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు.

ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశం చేశారు. రైతులు, పర్యావ రణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు.

## ముంబైలో నారా లోకేష్ పర్యటన.. ఎందుకంటే..



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబైలో పర్యటించనున్నారు. పలువురు పారిశ్రామిక వేత్తలను ఆయన కలువనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని వివిధ కంపెనీల నిర్వాహకులను ఆహ్వానించనున్నారు మంత్రి లోకేష్. పారిశ్రామికవేత్తలతో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు లోకేష్. లోకేష్ తన పర్యటనలో భాగంగా.. టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, ట్రాఫీగురా సీఈఓ సచిన్ గుప్తా, ఈఎస్ఆర్ గ్రూప్ హెడ్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్ సాదత్ షా, హెచ్‌పీ ఐఎన్సీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఇప్సితా దాస్ గుప్తా, బ్లూ స్టార్ లిమిటెడ్ డిప్యూటీ చైర్మన్ వీర్ అద్వానీతో సహా పలువురు పారిశ్రామికవేత్తలను కలవనున్నారు మంత్రి నారా లోకేష్. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ముంబై పర్యటన కొనసాగనున్నది. ఇవాళ సాయంత్రం ముంబైలో నిర్వహి స్తున్న 30వ సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో కూడా పాల్గొననున్నారు మంత్రి లోకేష్. అలాగే, నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు మంత్రి లోకేష్.

## శబరిమల బంగారం చోరీపై సిట్ దర్యాప్తుకు కేరళ హైకోర్టు ఆదేశం




**కొచ్చి (కేరళ) :** శబరిమల అయ్యప్ప ఆలయ ద్వార పాలకుల బంగారు తాపడం నుంచి బంగారం చోరీ జరిగిందన్న ఆరోపణలపై ఇవాళ ప్రాథమికంగా విచారించిన కేరళ హైకోర్టు, దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. అయితే, ఈ దర్యాప్తు గోప్యంగా ఉండాలని, ఎటువంటి సమాచారం లీక్ కాకూడదని కూడా ఉత్తర్వులిచ్చింది. ఈ కేసు దర్యాప్తుకు మాజీ పోలీసు సూపరింటెండెంట్ ఎస్ శశిధరన్ నేతృత్వం వహిస్తారు. క్రైమ్ బ్రాంచ్ చీఫ్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హెచ్ వెంకటేష్ పర్యవేక్షిస్తారు. ఈ దర్యాప్తు బృందంలో సైబర్ నిపుణులు సహా ముగ్గురు ఇన్స్పెక్టర్లు ఉంటారు. శబరిమల ఆలయానికి చెందిన బంగారు పూతతో కూడిన రాగి పలకలను ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు తొలగించిన 2019 నుండి దీనిపై దర్యాప్తు జరుగనుంది. కాగా, 2019లో ఆలయానికి విరాళంగా ఇచ్చిన రెండు బంగారు పూత పూసిన ఫలకాలు టీడీబీ ప్రాయోజిత, 'గ్లోబల్ అయ్యప్ప సంగమం' కార్యక్రమానికి ముందు స్ట్రాంగ్‌రూమ్ నుండి కనిపించకుండా పోయాయని ఉన్నికృష్ణన్ పొట్టి పేర్కొనడంతో దీనిపై వివాదం రేగిన సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల ఐడీబీ విజిలెన్స్ విభాగం దేవాలయం నుంచి మాయమైన వస్తువులను స్వాధీనం చేసుకుంది. కానీ ఈ బంగారు ప్లేట్ల నుండి దాదాపు 5 కిలోల బరువు దగ్గిందని ఆరోపణలు వచ్చాయి. దీనిపై, కేరళ దేవాదాయశాఖ మంత్రి వి ఎన్ వాసవన్ మాట్లాడుతూ.. టీడీబీ విజిలెన్స్ అక్టోబర్ 8న హైకోర్టుకు తన ప్రాథమిక నివేదికను సమర్పిస్తుందని చెప్పారు. ఈ క్రమంలో నిన్న.. శబరిమల అయ్యప్ప ఆలయంలో బంగారు పూత పనుల మాజీ సహాయకుడు, వ్యాపార వేత్త, బంగారు పలకల స్పాన్సర్ అయిన ఉన్నికృష్ణన్ పొట్టి వాంగ్మూలాన్ని టీడీబీ విజిలెన్స్ నమోదు చేసింది. తిరువనంతపురంలోని టిడిబి విజిలెన్స్ ప్రధాన కార్యాలయంలో ఉన్నికృష్ణన్ పొట్టిని దాదాపు మూడు గంటల పాటు ప్రశ్నించారు. అనంతరం ఆయన మీడియా ప్రశ్నలకు స్పష్టంగా సమాధానం ఇవ్వకుండానే అక్కడి నుంచి వెళ్లిపోబోయారు. అయితే, మీడియా అతన్ని నొక్కి అడిగినప్పుడు, నాకు ఒక వ్యక్తిగా స్వేచ్ఛ లేదా? హైకోర్టు ముందు ప్రతిదీ నిరూపి తమౌతుంది. నాకు స్వేచ్ఛగా తిరిగే హక్కు లేదా? సత్యమే గెలుస్తుంది అంటూ పొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇలా ఉండగా, కేరళ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) రెండూ ఈరోజు నుండి ఈ అంశంపై రాష్ట్ర వ్యాప్త ఆందోళనలను ప్రకటించాయి. అక్రమాలపై హైకోర్టు పర్యవేక్షణలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) దర్యాప్తును ఆ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఇలా ఉండగా, 2019, 2025 సంవత్సరాల్లో శబరిమల ఆలయం నుంచి బంగారు ప్లేట్లను మరమ్మత్తులు నిర్వహించే నిమిత్తం తీసివేశారు. వీటిని హైదరాబాద్, చెన్నైలోని వర్క్‌షాప్‌లకు పంపించారు. ఆ సమయంలోనే బంగారు పూతతో కూడిన ప్యానెల్‌లను తప్పుగా హ్యాండిల్ చేశారని, వాటి బరువు, బంగారం విషయంలో వ్యత్యాసాలు ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. దీంతో మరమ్మతుల కోసం తీసుకున్న బంగారు పూతతో కూడిన ప్యానెల్‌లను వెంటనే తిరిగి ఇవ్వాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో కోర్టు నియమించిన శబరిమల స్పెషల్ కమిషనర్‌కు సమాచారం ఇవ్వకుండా టిడిబి విధానపరమైన నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపణలు రావడంతో ఈ వివాదం మళ్లీ తీవ్రతరమైంది.

## పోలవరాన్ని పూర్తి చేయడమే లక్ష్యం : మంత్రి నిమ్మల రామానాయుడు




**న్యూఢిల్లీ :** పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక వరం అని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం నాడు మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులు భేటీ కానున్నారు. పోలవరం ప్రాజెక్టుపై సమీక్ష జరుగనుంది. సమావేశానికి ముందు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన నిమ్మల.. పోలవరం ఏపీకి వరమని, రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చే ప్రాజెక్టని పేర్కొన్నారు. పోలవరం 2014 నుంచి 2019 వరకు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 72 శాతం పూర్తయ్యిం దన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో పోలవరం ప్రాజెక్టు వెనక్కి నెట్టబడిందని పేర్కొన్నారు. జగన్ పాలనలో పోలవరం విధ్వంసం అయ్యిందన్నారు మంత్రి నిమ్మల. డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయ్యిం దన్నారు. గత పాలనలో పోలవరం ప్రశ్నార్థకమైపోయిందన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం సాధ్యం కాదు అనే విధంగా జగన్ వ్యవహరించారని మంత్రి నిమ్మల దుయ్యబట్టారు. సాక్షాత్తు జగన్ అసెంబ్లీలో పోలవరం గురించి చేసిన వ్యాఖ్యలు చూశామ న్నారు. 2023లో ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకా రంతో పోలవరం ప్రాజెక్టుని పట్టాలెక్కించి ఒక టార్గెట్ పెట్టుకొని పని చేస్తున్నామని మంత్రి నిమ్మల చెప్పారు. పోలవరం ప్రాజెక్టును ఫిజికల్‌గా మూడుసార్లు సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలిం చారని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు గతంలో రూ.850 కోట్లు ఇచ్చామని మంత్రి వివరించారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా రూ. 900 కోట్లు ఇచ్చామని తెలిపారు.


# ఆటో డ్రైవర్ల కళ్ళల్లో ఆనందం

**- కోవూరులో ఆటో డ్రైవర్ల భారీ ర్యాలీ - జిందాబాద్ చంద్రబాబు నాయుడు, వర్ధిల్లాలి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వమన్న నినాదాల హోరు - గత ప్రభుత్వంలో 260 కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం ఆటో సోదరులకు 435 కోట్లు ఆర్థిక సహాయం అందించింది - కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. గ్రీన్ ట్యాక్స్‌లు, రోడ్ ట్యాక్స్‌ల భయం లేదు - ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా కోవూరు నియోజకవర్గంలో 2 వేల 795 మంది లబ్ధి పొందారు - ఏపి ఆగ్రోస్ ఛైర్మెన్ మాలేపాటి సుబ్బా నాయుడు**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 90 వేల 669 మంది డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందించి కూటమి ప్రభుత్వం పక్షపాతి అని ప్రక్షపాత ప్రభుత్వమని సిఎం చంద్రబాబు నాయుడు నిరూపించారన్నారు ఎపి ఆగ్రోస్ ఛైర్మెన్ మాలేపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో కోవూరు కెవిఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోవూరు గ్రామంలోని బజారు సెంటర్ నుంచి కెవిఎస్ కళ్యాణ మండపం వరకు ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. జై తెలుగుదేశం పార్టీ. జై జై చంద్రబాబు నాయుడు, వర్ధిల్లాలి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వం అన్న నినాదాలతో ఆటో డ్రైవర్లు కోవూరు వీధుల్లో హోరెత్తించారు. అనంతరం పార్టీ ప్రతినిధిగా పాల్గొన్న ఎపి ఆగ్రోస్ ఛైర్మెన్ మాలేపాటి సుబ్బా నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేలు ఆర్థిక అందిస్తూ తలపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలలో పథకం ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం యిచ్చిన దసరా కానుకగా అభివర్ణించారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు 260 కోట్లు ఖర్చు చేస్తే... కూటమి ప్రభుత్వం ఆటో సోదరులకు 435 కోట్లు ఆర్థిక సహాయం అందించిందన్నారు.. అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుటంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయపడాల్సిన పరిస్థి ఉండేదని గుంతల రోడ్లు, పోలీసుల కేసులతో ఆటో తిప్పాలంటేనే భయపడే పరిస్థితి వుండేదన్నారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు10 వేలు మాత్రమే యిస్తే కూటమి ప్రభుత్వం 15 వేలు యిచ్చి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అందజేసే 15 వేల ఆర్థిక సహాయంతో డ్రైవర్లు తమ వాహనాల రిపేర్లు, మెయింటెనెన్స్, కుటుంబ అవసరాలు ఆసరాగా ఉంటుందన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే ఆటో సోదరులకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం గౌవర భృతి అందజేస్తుందన్నారు. అనంతరం రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ కోవూరు మండలంలో 773 విడవలూరు మండలంలో 257, కొడవలూరు మండలంలో 456 ఇందుకూరు పేట మండలంలో 613 బుచ్చి రూరల్ మరియు అర్బన్ మండలాలలో 696 కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో 2 వేల 795 మందికి లబ్ది చేకూరిందన్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాకదాదాపు కోట్లతో రోడ్లను మరమ్మతు చేసి ప్రయాణాన్ని సులభం చేసిందని పాత

వాహనాలపై ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను 20 వేల నుంచి 3 వేలకు తగ్గించి డ్రైవర్లకు ఉపశమనం కల్పించిందన్నారు. అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేకుంటే ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి సంబంధించి డ్రైవర్ల అకౌంట్లో డబ్బులు పడుకుంటే సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను కూడా అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు కూటమి ప్రభుత్వ అధినేత సిఎం చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి ఇ ఓ మోహన్ రావు, ఎంపిపి తుమ్మల పార్వతి, ఏఎంసీ ఛైర్మెన్ బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయమ్మ, తెలుగుదేశం పార్టీ కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరు పేట, బుచ్చి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీశ్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి మరియు అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# యాంత్రీకరణను అమలు చేస్తేనే లాభాలు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వ్యవసాయంలో యాంత్రీకరణను పూర్తిస్థాయిలో అమలు చేస్తేనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో రైతులు, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు తో వ్యవసాయ యాంత్రీకరణ గురించి జరిగిన వర్క్ షాప్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని సుస్థిరమైన ఆదాయ వనరుగా మార్చేందుకు యాంత్రికరణ ఆవశ్యకమన్నారు. దీని ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గి, ఉత్పాదకత పెరిగి వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. విత్తనాలు, ఎరువులు, టైం, కూలి ఖర్చులు అన్నింటిలో యాంత్రికరణ ద్వారా మిగులు ఉంటుందన్నారు. ఈ వర్క్ షాప్ లో ప్రదర్శించిన 60 రకాల యంత్రాలలో రైతులకు ముఖ్యంగా అవసరమయ్యే వాటిని వ్యవసాయ అధికారులు గుర్తించాలన్నారు. వివిధ మండలాలలో వివిధ రకాల పంటలకు వివిధ రకాల యంత్రాలు అవసరమవుతాయన్నారు. త్వరలోనే నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి యంత్ర పరికర అవసరాలను గుర్తించాలన్నారు. రైతులకు వ్యవసాయ యంత్రాలను అందించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. రైతులు, బ్యాంకర్ల మధ్య ప్రభుత్వం వారధిగా ఉంటుందన్నారు. ఇప్పటికే వివిధ రకాల యంత్రాలను ఉపయోగిస్తున్న రైతుల ద్వారా వారి అనుభవాలను తెలుసుకున్నారు. చివరిలో వరి పంటలో యూరియా వినియోగం గురించి ప్రత్యేకంగా తయారు చేసిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవతి, జిల్లా మత్స్య శాఖ అధికారి శాంతి, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపీ పిడి సత్యనారాయణ, ఆత్మ పిడి మురళి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి కోటారెడ్డిని ఘనంగా సన్మానించిన కొండేటి శివారెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా వేమిరెడ్డి కోటారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో టిడిపి నాయకులు నెల్లూరు క్లబ్ జిల్లా అధ్యక్షులు కొండేటి శివారెడ్డి నెల్లూరు నగరంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. సార్వత్రిక ఎన్నికల్లో కోటారెడ్డి చేసిన కష్టంతో మంచి పదవి వచ్చిందన్నారు. నెల్లూరు క్లబ్ సభ్యుడిగా కోటారెడ్డి ఉండటంతో పాటు తమలో ఒకరిగా ఉండటం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నెల్లూరు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఃని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం నెల్లూరు రూరల్ సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. రూరల్ ప్రజల నుంచి వచ్చిన కొన్ని అర్జీలు సమస్యలను కలెక్టర్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, జలదంకి సుధాకర్, కాకుపల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ వృద్ధ దంపతులు ఆవేదన

**చేజర్ల, (రాజధాని వార్తలు):** పిల్లలు లేరని చెల్లెలు కొడుకును దత్తత తీసుకొని పెంచి పెద్ద చేస్తే మామ ఆస్తి పైన కన్నేసి వారిని చిత్రహింసలకు గురి చేస్తున్న సంఘటన నెల్లూరు జిల్లా చేజర్ల మండలం వావిలేరు గ్రామంలో చోటుచేసుకుంది.వావిలేరు గ్రామానికి చెందిన అమ్మినేని రమణయ్యకి పెళ్లయినా పిల్లలు లేరు. ఆయన చెల్లెలు కొడుకు పెంచలయ్యని దత్తత తీసుకొని పెద్దవాడిని చేసి రమణయ్యే ఇంటి పక్కనే స్థలం ఇచ్చి ఇల్లు కట్టి ఇస్తే మాకు వృద్ధాప్యం వచ్చిన తరువాత మా ఆస్తి మీద కన్ను వేసి మా ఇల్లు పొలం తనకు కావాలంటూ మమ్మల్ని చిత్రహింసలకు గురి చేస్తున్నారని వృద్ధ దంపతులు మీడియా ముందు ఆవేదనతో విలపించారు. కనీసం బాత్ రూమ్‌లోకి వెళ్లేందుకు కూడా లేకుండా తాళాలు వేశారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. స్థానిక ఎస్సైకి కంప్లైంట్ ఇచ్చి మూడు రోజులు అవుతున్నా న్యాయం చేయ



లేదని, ఏమని అడగడంతో మంత్రి పిఏ కమల్ అనే అతను ఫోన్ చేస్తున్నాడని వెళ్లొద్దంటున్నాడని సాకులు చెప్పి మాకు న్యాయం చేయకుండా స్థానిక ఎస్సై కాలయాపన చేస్తున్నాడు అంటూ వారు వాపోయారు. గ్రామంలో ఉన్న కొందరు అతని వైపే సపోర్టు చేస్తుండడంతో మాకు న్యాయం చేసే వారు లేకుండా పోయారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆ వృద్ధ దంపతులు వేడుకుంటున్నారు.

# 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా నేర్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొల్లప నాయుడుపల్లి 1 అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులందరినీ హాజరుపరచి, గర్భవతులు, బాలింతలు మరియు పిల్లలకు అందించవలసిన పోషకాహారం గురించి తెలియపరుస్తూ, చిరుధాన్యాలు, ఆకుకూరలు పాలు, గుడ్లు, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాల సంజీవిని కిట్టు, పిల్లలకి ఇచ్చేటువంటి బాలామృతం ఇవన్నీ ఏ విధంగా వాళ్ళు పోషక విలువలు పోకుండా తయారు చేసుకొని తినవచ్చునని, వీడియోల రూపంలో తయారు చేసుకునే విధానాన్ని తల్లులందరికీ తెలియజేస్తూ ప్రతి తల్లి రక్తహీనత లేకుండా పోషక విలువలు ఉన్నటువంటి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలి పారు. అంగన్వాడీ కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆట పాటల ద్వారా విద్య నేర్పిస్తూ పూర్తి విద్య అవగాహనతో ప్రాథమిక పాఠశాలకు వెళ్లేటట్లు పిల్లలందరి పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని అలాగే అంగన్వాడీ సర్వే పరిధిలో ఉన్నటువంటి ప్రతి బిడ్డను కూడా అంగన్వాడీ కేంద్రానికి పంపించవలెనని సీడీపీఓ సునీలత తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు సిడిపిఓ పి సునీలత, సూపర్వైజర్ ఎం పద్మ, ఎమ్ ఎల్ హెచ్ పి మాధురి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ద్వారా నలుగురికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉద్యోగ అవకాశాలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వివిధ కారణాలతో విధి నిర్వహణలో మృతిచెందిన ప్రభుత్వ ఉద్యోగుల వారసులకు వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను అందించారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ వారి చాంబర్‌లో అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. టి.శ్రీపూజను రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా, డి.చక్రవర్తిని ట్రెజరీలో జూనియర్ అసిస్టెంట్‌గా, ఎ.నాగశివతేజను పంచాయతీరాజ్‌శాఖలో గ్రేడ్-2 ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా, కె జ్యోతిని బీసీ వెల్ఫేర్ డిపార్టుమెంటులో కామాటిగా నియమిస్తూ కలెక్టర్ కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు. ఉద్యోగాలు పొందిన వారందరూ విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

# "సోమిరెడ్డి అవినీతికి సర్వేపల్లి విలవిల": కాకాణి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, రాజుపాళెం, ఇనుకుర్తి, ముదిగేడు గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. సర్వేపల్లిలో ఎక్కడ చూసినా సోమిరెడ్డి అవినీతి దోపిడీ తప్ప, అభివృద్ధి వెతికినా కనిపించడం లేదు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకులు 100 కోట్ల రూపాయల గ్రావెల్‌ను కొల్లగొట్టారు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకుల అక్రమాలకు విరువూరు, సురాయపాళెం ఇసుక రీచ్‌ల చుట్టుపక్కల పల్లెల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. జెన్కో నుండి ఫ్లై యాష్ అక్రమ తరలింపులో తన వాటా మరింత పెంచాలంటూ డిమాండ్ చేస్తూ, సోమిరెడ్డి ఏకంగా జెన్కో మీదకే దాడికి ఉసిగొల్పాడు. పొదలకూరు మండల కేంద్రంలో లేఔట్ల యజమానుల దగ్గర బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకులు డబ్బులు దండుకున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అంగన్వాడీ పోస్టులు అమ్ముకొని ఉద్యోగ నియామక పత్రాలు ఒక్కరికీ, ఉద్యోగాలు చేసేది మరొకరు అంటే, ఉద్యోగ అర్హత లేని వారి దగ్గర డబ్బులు వసూలు చేసి, ఉద్యోగ అర్హత కలిగిన వారికి నియామక పత్రాలు అందించి, అర్హత లేని వారు ఉద్యోగాలు నిర్వహించేటట్టుగా సర్దుబాటు చేశారు. మద్యం దుకాణాలు, బెల్టు షాపులకు సోమిరెడ్డి ప్రాంతాలను బట్టి రేట్లు నిర్ణయించి, నెలవారి మామూళ్లు దండుకుంటున్నాడు. సోమిరెడ్డి ముఠా వెంకటాచలం మండల కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కాజేసేందుకు స్కెచ్ వేసింది. సోమిరెడ్డి కనుసన్నలలోనే ప్రభుత్వ, ప్రైవేట్ భూముల ఆక్రమణలు ప్రభుత్వ సంపద, ప్రైవేట్ పొలాల్లో చెట్లు నరికి వేయడం లాంటి దుర్మార్గపు ఘటనలు కోకొల్లలు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకుల ఆదేశాలతోనే పామాయిల్ ట్యాంకర్లు దోపిడీ చేయడం, ఖాళీ ట్యాంకర్లను తీసుకొని వెళ్లి, రోడ్డు పక్కన తోసేసి, ఆక్సిడెంట్ లాగా చిత్రీకరించడంలాంటి అధునాతన దోపిడీ పద్ధతులు వెలుగుచూస్తున్నాయి. సోమిరెడ్డి అవినీతి కక్కుర్తికి సర్వేపల్లి నియోజకవర్గం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. కూటమి పాలన మోసాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ధాన్యం కోతలు పూర్తయ్యి అమ్మకాలన్ని జరిగి రైతులు తీవ్రంగా నష్టపోయాక, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమంటూ, నాటకాలు ఆడటం సిగ్గుచేటు. కూటమి ప్రభుత్వ ఆగడాలను ఎప్పటికప్పుడు డిజిటల్ బుక్‌లో నమోదు చేయండి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల పట్ల అనుచితంగా వ్యవహరించిన ఏ ఒక్కరిని విడిచిపెట్టం. జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేవారు. చంద్రబాబు ప్రలోభాలకు ఆశపడి ఓట్లు వేసినందుకు, చంద్రబాబు తగిన శాస్తి చేశాడని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అన్ని విధాలా అండగా నిలుస్తాం. నూతన ఇళ్లు నిర్మించుకున్న మందారపు మోహన్ దంపతులను అభినందించి, ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న మూడి మస్తానయ్య ను పరామర్శించి, ఇటీవల మరణించిన మాలిపాటి ఓబుల్ రెడ్డి భార్య సీతమ్మ, సంగారపు సుబ్బయ్య భార్య రమణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాకాణి.

# ఆటో డ్రైవర్ల సేవలో పాల్గొన్న శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 3,479 మంది లబ్ధిదారులకు 5 కోట్ల 22 లక్షల రూపాయల చెక్కును ఆటోడ్రైవర్ మిత్రులకు అందజేసిన నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌లకి నెల్లూరు రూరల్ ఆటో డ్రైవర్ల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం రెండు రెండూ కళ్ళులా సాగుతున్నాయి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సంవత్సర కాలంలో ఇంత మంచి చేసిన కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడండి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విజేతలను ఎంపిక చేయండి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఛాంపియన్ ఫార్మర్ (వ్యవసాయ విజేతలు) ఎంపిక చేసి, వ్యవసాయంలో నూతన విధానాల అమలు ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా తయారు చేసేందుకు ప్రణాళిక రచిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వ్యవసాయ యాంత్రీకరణ గురించి జరిగిన వర్క్ షాప్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత జిల్లాలో వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా తయారు చేసేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమన్నారు. ప్రాథమిక రంగం అభివృద్ధికి చొరవ తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. వ్యవసాయంలో వినూత్న విధానాలను ప్రయోగాత్మకంగా అమలుచేసి చూపిస్తేనే ఫలితాలు వస్తాయన్నారు. ఇందుకుగాను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి ఔత్సాహిక రైతులను ఎంపిక చేసి వారిని వ్యవసాయ విజేతలుగా తీర్చిదిద్దుతామన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ పంట పురోగతిని చూపిస్తూ, ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపేవారుగా, సాగు నీటి నిర్వహణలో నైపుణ్యం సాధించేవారిగా, మంచి ఎరువులు, పురుగుమందుల నిర్వహణ పద్ధతులు పాటించే విధంగాను, సాగులో మెరుగైన వ్యవసాయ యంత్రాలను ఉపయోగించే విధంగా, పోస్ట్ హార్వెస్ట్ టెక్నిక్‌లను ఉపయోగించడం, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించడం, సేంద్రియ వ్యవసాయాన్ని ఆచరించడం తదితర నైపుణ్యాలను అందిపుచ్చుకునే విధంగా తయారు చేస్తామన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని మిగతా రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు మరలే విధంగా అలాగే ఆధునిక సాంకేతికత మేళవించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

విత్తనాల దశ నుండి పంట అమ్మకం దశ వరకు అన్ని పరిస్థితుల్లో వారికి చేదోడుగా ఉంటామన్నారు. ఈ సమా వేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవతి, జిల్లా మత్స్య శాఖ అధికారి శాంతి, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపీ పిడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5న మహా కార్తీక దీపోత్సవం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని నెల్లూరు చెరువు సమీపంలోని గణేష్ ఘాట్ స్వర్ణ లింగేశ్వర స్వామి ఆలయం వద్ద నవంబర్ ఐదవ తేదీ మహా కార్తీక దీపోత్సవ కార్యక్ర మాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సింహపూరి కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షురాలు డాక్టర్ వెన్నెల, ఉపాధ్యక్షురాలు కే.జయప్రదలు పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని స్థానిక ఎన్ఆర్ కళ్యాణ మండపంలో కార్తీక దీపోత్సవ సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్తీక దీపోత్సవం సందర్భంగా ఉదయం ఆరు గంటల నుంచి కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. తాత్కాలిక శివలింగానికి అభిషేకాలు, రుద్ర హోమాలు, స్వామి వారి కళ్యాణం ఉంటాయన్నారు. వేలాదిమంది భక్తులు ఈ కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కోడూరు జయరామయ్య, ఏ వి ఆర్ మోహన్ రావు, వ్యాస్ ప్రసాద్, కాకు మురళి, గడ్డం విజయ్, జనార్దన్ రాజు హర్షవర్ధన్, కార్తీక దీపోత్సవ కమిటీ సెక్రటరీ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్ డి ఏ కూటమి మరింత బలోపేతం


**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఎన్‌డిఏ కూటమి పార్టీలు నియోజక వర్గంలో మరింత బలోపేతం అవుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో కూడా కూటమి పార్టీలు సహాయంతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తామని శ్రీకాళహస్ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడతూ గత వైసీపీ పాలనలో ఎన్నో కష్ట, నష్టాలకు ఓర్చి టిడిపి విజయం కోసం పని చేసిన నాయకులకు కూటమి ప్రభుత్వంలో తగు న్యాయం జరుగుతుందని చెప్పారు. గత ఎన్నికల్లో దాడులకు గురై కేసులకు గురైన కూటమి నేతల్లో కొట్టే సాయి ప్రసాద్‌కి ఆ శివయ్య అనుగ్రహం లభించిందని, పాలక మండల సభ్యుల్లో కూడా యువతకు అవకాశం లభించింది అన్నారు. అంతేకాకుండా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌తో కూడా చర్చించామని, మరో ఆరు నెలల్లో శ్రీకాళహస్తి దేవస్థానంలో సమూల మార్పులు చోటు చేసుకోబోతున్నాయన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ నుండి వచ్చిన నేతలు పదవులు రాలేదని అధైర్యపడకుండా పార్టీ కోసం కలిసి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పాలక మండలి



చైర్మన్, సభ్యుల నియామకం జీవో విడుదలైన వెంటనే రాష్ట్ర మంత్రి లోకేష్ బాబును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసి పదవీ ప్రమాణ స్వీకారం ఎప్పుడో తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్, మండలి చైర్మన్‌గా నియమి తులైన కొట్టే సాయి ప్రసాద్, సభ్యులుగా నియమి తులైన వాకచర్ల గురప్ప శెట్టి, గాదిపాకుల గోపి తదితరులు ఉన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డులో తనను ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తనకు పదవి రావడంలో సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన సోదరులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కుటుంబం చేస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శివయ్యకు సేవ చేసుకునే అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ భక్తుల సౌకర్యాల కోసం, ఆలయ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. శ్రీశైలం ఆలయ ట్రస్ట్ బోర్డులో మొత్తం 16 మంది సభ్యులు కాగా నలుగురు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నికయ్యారని, తనకు ప్రత్యేక ఆహ్వానితుడిగా గౌరవప్రద స్థానం



పొందడంలో తనకు తోడుగా నిలిచిన కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు.

# సంపాదకీయం

## అయోమయం.. అమెరికన్ జాబ్ మార్కెట్!

ఇతర దేశాలకు చెందిన దిగ్గజ టెక్ కంపెనీలు అమెరికాలో వివిధ సంస్థల ప్రాజెక్టులను చేపడుతుంటాయి. ఆ కంపెనీల ప్రణాళికలను బట్టి నియామకాలు, తొలగింపులు చేపడతాయి. అప్పటిదాకా ఆ ప్రాజెక్టుల్లో ఉండే అమెరికా పౌరులు కూడా కొన్ని సందర్భాల్లో ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతూ ఉంటుంది. అమెరికాలోని ఐటీ రంగం మీద విదేశీ టెక్ కంపెనీల గుత్తాధిపత్యం, దరిమిలా అమెరికన్ యువత అవకాశాలు కోల్పోతూ ఉండటం ట్రంప్‌నకు ఆగ్రహం కలిగించినట్లు ప్రచారం అవుతోంది. ఆయన తాజా నిర్ణయాల్లో అమెరికాయేతర కంపెనీల మీద ప్రతీకారేచ్ఛ గోచరించడానికి కారణం ఇదే. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తొలినాటి నుంచి ఇవాల్టి దాకా స్థిరంగా ఉన్న సమస్య అమెరికాలోని జాబ్ మార్కెట్! నిజానికి ఈ సమస్య రోజురోజుకూ కొండలా పెరిగిపోతున్నది. సాధారణంగా జాబ్ మార్కెట్ అంటే- కొత్తవారికి దక్కే ఉద్యోగావకాశాల గురించేనని అనుకుంటాం. కానీ ఇప్పుడు అమెరికాలో సీనియర్లకు కూడా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. వారి మెడపై కూడా కత్తి వేలాడుతోంది. పెద్ద కంపెనీలు ఎంతో కాలంగా సంస్థలోనే కొనసాగుతున్న, కీలక స్థానాలకు చేరుకున్న ఉద్యోగులను కూడా నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నాయి. ఇరవై-పాతికేళ్ల అనుభవం ఉన్నవారు కూడా హఠాత్తుగా ఉద్యోగాలు కోల్పోతున్నారు. కొన్ని సంస్థల్లో డైరక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ల స్థాయికి చేరుకున్న వారి పరిస్థితి కూడా కుదురుగా లేదు. ఏ క్షణాన్నయినా ఉద్యోగం పోవచ్చునన్న భయం ప్రతి ఒక్కరినీ వెన్నాడుతోంది. ఒక సీనియర్‌ను ఉద్యోగం నుంచి తప్పిస్తే, అదే వేతనానికి ముగ్గురు నలుగురు ఫ్రెషర్స్‌ను తీసుకోవచ్చుననే సంస్థల ఆలోచనా సరళి, పర్యవేక్షక స్థాయి ఉద్యోగాల అవసరం అంతకంతకూ తగ్గుతుండడం ఇందుకు మరోకారణం. ఉద్యోగాలు కోల్పోతున్న సీనియర్లకు కొత్త ఉద్యోగాలు దొరకడం కష్టమవుతోంది. ఒక ఉద్యోగంలో సీనియారిటీ గడించడం అంటే- అక్కడ అవసరమైన మూస పనికి అలవాటు పడి ఉండటం. అలాంటి వారికి ఉద్యోగం పోయి జాబ్ ప్రొఫైల్ మారితే అందుకు తగినట్టు ఎడ్జస్ట్ కావటం సులువు కాదు. ఐటీ రంగంలో రోజురోజుకూ మారే సాంకేతికతకు అప్‌డేట్ కానివారికి మళ్లీ ఉద్యోగం దొరకడం మరీ కష్టం అవుతున్నది. చాలా కాలం కిందటే అమెరికాలో స్థిరపడిన వారి పరిస్థితి దయనీయం. వారు ఉద్యోగం పోగానే ఖాళీగా ఉండలేక ఏదైనా వ్యాపారంలోకి ప్రవేశించి అక్కడ అనుభవం లేక చేతులు కాల్చుకుంటున్నారు. అమెరికాలో వ్యాపారాల పరిస్థితి సైతం సజావుగా లేకపోవడం మరో సమస్య. సాధారణంగా ఐటీ ఉద్యోగులు తరచుగా ఒక సంస్థ నుంచి మరో సంస్థకు మారుతూ ఉంటారు. ఇలా మారడం వలన త్వరత్వరగా వేతనాల మెట్లు ఎక్కుతూ వెళ్లవచ్చునని భావిస్తారు. ఈ పోకడను జాబ్ హాపింగ్ అంటారు. ప్రస్తుతం ఉన్న వాతావరణంలో ఎవ్వరూ ఈ ఆలోచనను దరిదాపులకు రానివ్వటం లేదు. ఉన్న ఉద్యోగం వదిలేస్తే మరొకటి దొరకబుచ్చుకోవడం సాధ్యం కాదనే భయం వారిని నిలువరిస్తున్నది. ఉద్యోగాలు ఇప్పించే కన్సల్టెన్సీల స్థితి కూడా కష్టంగా ఉన్నది. పేరోల్స్ రన్ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఎన్నారైలకు సంబంధించినంత వరకు, అమెరికాలో ఉద్యోగ సంక్షోభం ఈ దేశానికే పరిమితం కాబోదు. ఎన్నారై తెలుగువారి సంఖ్య అమెరికాలో గణనీయంగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాల మీద కూడా పడుతుంది. ట్రంప్ విధించిన సుంకాలు, ఆయన పరిపాలన తీరు భారతదేశం నుంచి జరిగే అన్ని రకాల ఎగుమతులపై ప్రభావం చూపించడం సహజం. వజ్రాలు, వస్త్రాలు, ఫార్మా, ఆంధ్రప్రదేశ్ విషయంలో రొయ్యల ఎగుమతులపై సుంకాల ప్రభావం కనిపిస్తూనే ఉంది. అన్నిటి కంటే ముఖ్యంగా అమెరికన్ జాబ్ మార్కెట్ దెబ్బతినడం వల్ల ఎన్నారైల నిధుల వరద ఇండియాకి తగ్గి రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత నెలకొనే ప్రమాదం అధికం. అమెరికాలో స్థిరపడిన తెలుగువారు తమ మిగులు ఆర్జనతో స్వంత రాష్ట్రాల్లో ఆస్తుల కొనుగోలుకు మొగ్గు చూపుతారు. ఎక్కువమంది హైదరాబాదులో ఒక మంచి గేటెడ్ కమ్యూనిటీలో విల్లా కొని తల్లి దండ్రులను అక్కడ ఉంచాలని అనుకుంటారు. అలాగే తాము ఏడాదిలో ఒకసారి వచ్చి గడపడానికి హైదరాబాదు గేటెడ్ కమ్యూనిటీలను ఎంచుకుంటారు. ఆ మాటకొస్తే ఎన్నారై కొనుగోలుదారుల్ని లక్ష్యంగా పెట్టుకునే వెలిసిన వెంచర్లు హైదరాబాదు శివార్లలో అనేకం. ఇప్పుడు ఎన్నారైలు అమెరికా జాబ్ మార్కెట్‌లో అనిశ్చితి కారణంగా స్వదేశంలో పెట్టుబడులకు ధైర్యం చేయలేకపోతున్నారు. వీసా ఫీజుల పెంపు వంటి నిర్ణయాల వల్ల భారతీయ సంస్థలకు కొత్తగా భారీ ఎదురుదెబ్బ తగిలిందని అనుకోనక్కరలేదు. కోవిడ్ అనంతర పరిణామాల నుంచి అమెరికన్ మార్కెట్ పెద్దగా కోలుకున్నది లేదు. పాతవారి తొలగింపులు, కొత్తవారికి ఉద్యోగాలు లేని స్థితి ఇప్పటికే ఉంది. అయితే, ఇప్పటి వరకూ పెద్ద కంపెనీలు తమకు ప్రాజెక్టులు వచ్చినప్పుడు అప్పటికప్పుడు ఉద్యోగుల వెతుకులాట అవసరం లేకుండా, ముందుగానే హెచ్1బి వీసాలు ప్రాసెస్ చేయించి సిద్ధంగా ఉంచుకొనేవి. వీసా ఫీజుల పెంపు నిర్ణయం ఈ పద్ధతిని దెబ్బతీస్తోంది. వీసా, వేతనం, లాటరీ మధ్య లింకుపెట్టిన ట్రంప్ చర్యలు చిన్న కంపెనీలకు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడి నిర్ణయాలు ఎప్పటికప్పుడు మారిపోతూండటం కూడా ఈ రంగంలో అనిశ్చితికి, గందరగోళానికి కారణమవుతోంది. ప్రశాంతత ఎప్పటికి సాధ్యమో చెప్పలేని స్థితి.

# టిడిపి మహిళా నేతకు శ్రీకాళహస్తి ఆలయ కమిటీ సభ్యురాలుగా రుద్రాక్షల కౌసల్యమ్మ




**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** పట్టణం 13వ వార్డుకి చెందిన తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురాలు 13వ వార్డు ఇంచార్జ్ రుద్రాక్షల కౌసల్యమ్మ శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆమె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గంగోటి నాగేశ్వరరావు, పులుకొల్లు రాజేశ్వరరావుతోపాటు పలువురు టిడిపి నేతలు ఆమెను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 ఎన్నికలలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గెలుపు కొరకు తాను చేసిన కృషికి గుర్తించి ఈ పదవి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధితోపాటు తనకిచ్చిన పదవికి వన్నె తెచ్చే విధంగా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా వెంకటగిరి అభివృద్ధి కోసం హోనిసలుకృషి చేస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అదే విధంగా పార్టీ నాయకులకు ప్రజలకు అందుబాటులో ఉంటున్న అని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ బోర్డు సభ్యురాలుగా పదవి లభించడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ కౌసల్యమ్మను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో కౌసల్యమ్మ మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, జనసేన మహిళా అధ్యక్షురాలు రాధమ్మ మరియు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు

**- జీఎస్టీ పన్ను తగ్గింపు ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలి : కలెక్టర్ మహేష్ కుమార్ - జీఎస్టీ తగ్గింపుపై విఘాతం కలిగితే స్వయంగా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తే చర్యలు**






**అమలాపురం, (రాజధాని వార్తలు):** జీఎస్టీ తగ్గింపు విషయంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయంపై కలెక్టర్ శనివారం జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను ప్రజలందరికీ చేరవేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ లక్ష్యసాధనలో అధికారులు, ఏజెన్సీలు, డీలర్లు, వ్యాపారులు పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరు జీఎస్టీ లబ్ధిని పొందడానికి అర్హులేనన్నారు. ఈ విషయంలో ఎవరైనా అడ్డం కులు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము అని కలెక్టర్ హెచ్చరించారు. జీఎస్టీ పన్ను తగ్గింపు వల్ల ప్రజలకు లభించాల్సిన ప్రయోజనాలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే, అటువంటి వారిపై స్వయంగా గ్రీవెన్స్ నందు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు సూచించారు. వ్యాపారులకు, వినియోగదారులకు ఎటువంటి నష్టం కలగకుండా పూర్తి అవగాహనతో పని చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో కలెక్టరేట్‌లో ఒక ప్రత్యేక జీఎస్టీ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, డీలర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

# వెంగారెడ్డి పాలెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా : సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి

**సంగం, (రాజధాని వార్తలు):** వెంగారెడ్డి పాలెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని, అలాగే గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన ఆ సమస్యలను వెంటనే తీర్చే బాధ్యత తమపై ఉందని సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగం మండలం వెంగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ నందు. గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి గ్రామ సభ ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరంలో జరిగిన పనుల గురించి, తదుపరి సంవత్సరంలో చేయబోయే పనుల గురించి గ్రామ సభకు హాజరైన శ్రామికులకు వివరిస్తూ ఇంకా ఏమైనా కొత్తగా గుర్తించవలసిన పనులు ఉంటే గుర్తించి ఎస్టిమేషన్లు వేయించాలని కోరారు. అలాగే ఎన్ ఎం ఎం ఎస్. ఫేస్ యాప్‌ల గురించి ఉపాధి హామీ శ్రామికులకు క్లుప్తంగా వివరించారు. తదుపరి పంచాయతీ గురించి మాట్లాడుతూ పరిసరాల పరిశు



భ్రత గురించి ప్రజలకి వివరించారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు వాట్సప్ ద్వారా పొందు సేవల గురించి మరియు జీఎస్ట్ తగ్గుదల గురించి ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ గ్రామ సభకి పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్ర మరియు ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రూ.3.56 కోట్లతో సిసి రోడ్లకు శంకుస్థాపన



**అమలాపురం, (రాజధాని వార్తలు):** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 3.5 6 కోట్లతో ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో పలు సిసి రోడ్లకు అమలాపురం ఎంపీ జిఎంసి హరీష్ బాలయోగి స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజులు శనివారం శంకుస్థాపన చేశారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో సీసీ రోడ్డుకు ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శంకుస్థాపన చేశారు. గ్రామంలో 32 సీసీ రోడ్లను రూ. 3.56 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు బలుసుల పేట అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు, 13వ వార్డు సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్వయాన ముఖ్యమంత్రి జిల్లా అయిన చిత్తూరు జిల్లాలో ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత సంఘటనపై దర్యాప్తు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు సంబందించిన నిందితులను వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఓఎన్జిసి సహకారంతో కుట్టు మిషన్లు పంపిణీ





**అల్లవరం, (రాజధాని వార్తలు):** మహిళలు స్వయం ఉపాధితో స్వావలంబన దిశగా ముందుకు సాగేందుకు ఓఎన్జిసి మహిళలకు సహకారాన్ని అందించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రులో ఓఎన్జిసి రాజ మండ్రి ఎసెట్ సౌజన్యంతో బోడసకుర్రులో 100 మంది మహిళలకు కుట్టు మిషన్‌ల శిక్షణ నిర్వహించింది. శిక్షణ పూర్తి చేసుకున్న 100 మహిళలకు సర్పంచ్ రొక్కల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉచితంగా కుట్టుమిషన్లను ఓఎన్జిసి ఐఎం రామ్ చంద్, ఎన్జీవో సుధీర్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా వృద్ధి చెందాలని ఓఎన్జిసి సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే మహిళలను కోరారు. ఎస్సీ స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు హామీ ఇచ్చారు అలాగే బోడసకురు పాలెంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్యనారాయణ రాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు ఎంపీడీవో గౌరీ కుమారి, అరవ చంటి, ఆడప వెంకటేశ్వరరావు, ముత్యాల బాబి, అడపా శ్రీను, రొక్కల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో నడిపి ఆకట్టుకున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తిలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వయంగా ఊరందూరు నుంచి ఎస్ ఎల్‌వి కళ్యాణ మండపం, పానగల్లు వరకు స్వయంగా ఆటో నడుపు కుంటూ ఆటో ర్యాలీలో ఎమ్మెల్యే ఆటో డ్రైవర్‌గా మారి ఆటో కార్మి కుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆటో డ్రైవర్ల కష్టాలు, సమస్యల గురించి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల ఖాతాలో 15 వేల రూపాయలు చొప్పున జమ చేయనున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ పథకం కింద 1883 మందికి లబ్ధి పొందారన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో 436 కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. దీంతో ఆటో డ్రైవర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, దేవస్థానం పాలక మండలి అధ్యక్షులుగా నియమితులైన కొట్టే సాయి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, పలువురు అధికారులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఛాంపియన్‌గా రాబోతున్న రోషన్ మేక.. రిలీజ్ డేట్ ఫిక్స్!




టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ హీరోగా.. విలన్‌గా.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా..విభిన్న పాత్రల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా ఒకప్పుడు కుటుంబ కథా సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. అయితే అలాంటి శ్రీకాంత్ కొడుకు రోషన్ కూడా తండ్రి బాటలోనే హీరోగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. ఈయన మొదట 'నిర్మలా కాన్వెంట్' అనే మూవీతో సినిమాల్లోకి వచ్చి.. 'పెళ్లి సందడి' మూవీతో హీరోగా గుర్తింపు సంపాదించారు. ఈ సినిమాలో శ్రీలీల అందం, రోషన్ యాక్టింగ్‌కి మంచి మార్కులు పడ్డాయి. అయితే పెళ్లి సందడి సినిమా విడుదలయ్యాక దాదాపు నాలుగు సంవత్సరాలకి తన కొత్త సినిమా ఛాంపియన్ విడుదల డేట్‌ని అనౌన్స్ చేశారు. మరి రోషన్ నటిస్తున్న ఛాంపియన్ మూవీ ఎప్పుడు విడుదల కాబోతోంది అనేది చూస్తే.. ఈ ఏడాది చివర్లో క్రిస్మస్ పండగ సందర్భంగా తన కొత్త సినిమా ఛాంపియన్ మూవీ రిలీజ్ డేట్‌ని ఫిక్స్ చేశారు చిత్ర యూనిట్.. తాజాగా రోషన్ ఫ్లైట్ నుండి దిగుతున్న ఫోటోతో పోస్టర్ రిలీజ్ చేసి.. 2025 డిసెంబర్ 25 క్రిస్మస్ కానుకగా ఛాంపియన్ మూవీ విడుదల చేస్తున్నట్టు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. దీంతో నాలుగు సంవత్సరాల తర్వాత రోషన్ కొత్త సినిమాతో రాబోతున్నారని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. ఛాంపియన్ మూవీ పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న సంగతి మనకు తెలిసిందే. ఈ సినిమా ఇప్పటివరకు మనం చూడని అతిపెద్ద స్పోర్ట్స్ సంబంధిత డ్రామాగా తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది.

ఇప్పటికే ఛాంపియన్ మూవీ నుండి వచ్చిన గ్లింప్స్ అద్భుతంగా ఉండడంతో పాటు ఈ గ్లింప్స్‌లో హైటెక్నికల్ బ్రిలియంట్ రోషన్ అథ్లెటిక్ ట్రాన్స్ఫర్మేషన్ లుక్ ఎంతోమందిని మంత్ర ముగ్ధుల్ని చేసింది. తాజాగా విడుదల చేసిన పోస్టర్లో రోషన్ స్టైలిష్ సూట్‌లో ఎంతో స్టైలిష్‌గా చూపించారు. ప్రస్తుతం పోస్టర్ తోనే ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేయడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఛాంపియన్ మూవీ విషయానికి వస్తే.. నేషనల్ అవార్డు విన్నర్ అయినటువంటి ప్రదీప్ అద్వైతం ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు.అలాగే ఈ సినిమాని స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిమ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా అనస్వర రాజన్ నటిస్తోంది.. మిక్కీ.జే.మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. అయితే ఈ సినిమా సెలక్షన్ విషయంలో ఓ స్పెషల్ ఉంది. అదేంటంటే.. రోషన్ పెళ్లి సందడి సినిమా చేశాక దాదాపు 50 కథలను రిజెక్ట్ చేసి ఫైనల్ గా ఈ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఉన్న ఛాంపియన్ మూవీకి ఓకే చెప్పారట. అలా 50 సినిమాలు రిజెక్ట్ చేసి ఈ సినిమాని ఓకే చేశారంటే ఇందులో కథ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది.. అలాగే సినిమా నిర్మాతలు ఇది ఒక ప్రభావవంతమైన స్పోర్ట్స్ సినిమా అని.. థియేటర్లో సినిమా చూస్తే గొప్ప అనుభూతి కలుగుతుంది అని హామీ ఇస్తున్నారు. మరి చూడాలి ఛాంపియన్ సినిమా రోషన్‌కి ఎలాంటి రిజల్ట్ అందిస్తుందో.

# ఆ ముగ్గురిలో భయంకరమైన రియలేజేషన్!




సినిమా అంటే ఏదో ఊహాలోకం. అక్కడ కొచ్చి ఏదో సాధించాలనే తపన. పది మందిలో తానో స్పెషల్ అనిపించుకోవాలనే ఆరాంట. అందుకోసం ఏళ్ల తరబడి శ్రమ. ఈ క్రమంలో ఏదో ఒక తెలియని శక్తి ముందుకు నడిపిస్తుంది. ఎన్నో కష్టనష్టాలు ఓర్చి చివరికి సక్సెస్ అవుతారు. అటుపై పేరు..డబ్బు..పరపతి అన్ని వస్తాయి. ఆ తర్వాత కొంత కాలానికి కొందరిలో వచ్చే రియలైజేషన్ చూస్తే? జీవితం అంటే ఇంతేనా? అనిపించక మానదు. అలాంటి వాళ్లలో ప్రముఖుడు ఎవరు? అంటే ముందుగా పూరి జగన్నాధ్ పేరు చెప్పాలి. పూరి ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వెళ్లి పెద్ద డైరెక్టర్ అయ్యాడు. గొప్ప గొప్ప నటుల్ని డైరెక్ట్ చేసాడు. కోట్లు సంపాదించాడు. లగ్జరీ లైఫ్ ని ఆస్వాదించాడు. ఇప్పుడు పూరి చెప్పే మాట ఏంటో ? తెలుసా? సంతోషంగా ఉండటం అంటే కోట్లు సంపాదించడం కాదు. పేరు సంపాదించడం అంతకన్నా కాదు. సమాజంలో గౌరవ మర్యాదలు అసలే కాదు. ఇష్టపడిన పనని సంతోషంగా చేయడంలో అసలైన సంతోషం ఉంటుదన్నాడు ఓ రోజు. అది వదిలేసి తెలియని దాని కోసం పరుగులు పెట్టి జీవితాన్ని గందరగోళం చేసుకుంటున్నారని తన అనుభవ పూర్వకంగా చెప్పే ప్రయత్నం చేసారు. సరిగ్గా ఇలాంటి హితబోధనే చేసారు గురూజీ త్రివిక్రమ్. మనిషి బ్రతికినంత కాలం నిజాయితీగా, నిబద్ధతతో, ఎలాంటి చెడు అలవాట్లు లేకుండా జీవించడంలోనే అసలైన సంతోషం ఉంటుందన్నారు. దాన్ని వదిలేసి ఎక్కడికో ఏదో సాధించాలని పరుగలు తీడయం అన్నది అనవసరమైన చర్యగానే పేర్కొన్నారు. జీవితంలో ఏదైనా సహజంగా జరగాలి తప్ప పని గట్టుకుని అలాగే ఉండాలని వాస్తవానికి దూరంగా ఉండటం అన్నది జీవితమే కాదన్నారు. తాజాగా యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కూడా వాళ్లిద్దరి నోట్లో నుంచి ఊడి పడినట్లే మాట్లాడాడు. సినిమా అనే ఫ్యాషన్‌తో తన ప్రయాణం ఎలా మొదలైంది? ఎక్కడ నుంచి ఎక్కడికి ఎలా వచ్చాడు? అన్నది ఎంతో చక్కగా వివరిస్తూ గొప్ప రియలైజేషన్ చూపించాడు. కూలి పనులు చేసాను. నచ్చని పని అయిన సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసాను. సినిమాలు చేసే క్రమంలో కష్టాలు పడ్డాను. సక్సెస్ అయిన తర్వాత ఎంతో మంది డబ్బున్న వాళ్లను చూసాను. హీరోయిన్లతో నటించాను. గొప్ప గొప్ప వ్యక్తులను కలిసాను. ఇవన్నీ చూసిన తర్వాత ఎలాంటి అబద్దాలు చెప్పకుండా..నీతిగా..నిజాయితీగా ఉండటంలోనే అసలైన సంతోషం ఉంటుందని..అదే అసలైన జీవితామని తనలో వచ్చిన రియలేజేషన్‌గా పేర్కొన్నాడు. అప్పుడప్పుడు రాంగోపాల్ వర్మ కూడా చేసే వ్యాఖ్యలు అంతే ఆసక్తికరంగా ఉంటాయి.

# సీతమ్మ ఎగ్జిట్‌తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్.రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అత్రాంగిరే తర్వాత ధనుష్‌తో ఆనంద్ తెరక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. గుడ్ లక్ జెర్రీ, రక్షాబంధన్‌లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్.రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. నయి నవేలీ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్‌గా కృతిసనన్ ఎంపికైంది. తేరే ఇష్క్ మేలో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్‌ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్ఫెక్ట్‌గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్- ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి.

ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్‌లో ఉంది. ఆర్టికల్ 370, ఓఎమ్ జీ 2 లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో హక్ అనే చిత్రంతో ప్రేక్షకుల ముం దుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.

# బాలయ్య హిస్టారికల్ టచ్.. నెక్స్ట్ లెవెల్ బ్లాస్ట్..!



నందమూరి బాలకృష్ణ అఖండ 2 ఈ ఇయర్ డిసెంబర్‌కి రిలీజ్ ఫిక్స్ చేసుకోగా ఆ సినిమా పూర్తి కాగానే నెక్స్ట్ సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టారు. బాలయ్య 111 సినిమాను గోపీచంద్ మలినేని డైరెక్షన్‌లో చేస్తున్నారు. ఆల్రెడీ ఈ కాంబినేషన్‌లో వీరసింహారెడ్డి సినిమా వచ్చింది. నందమూరి ఫ్యాన్స్‌కి వీరసింహారెడ్డి సూపర్ మాస్ ట్రీట్ ఇచ్చింది. స్వతహాగా బాలయ్య ఫ్యాన్ అయిన గోపీచంద్ ఆయన్ను డైరెక్ట్ చేసి అదరగొట్టారు. ఐతే వీర సింహారెడ్డి టైంలోనే బాలయ్యతో మరో సినిమా చేయాలని ఉందని చెప్పగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అందుకే అఖండ 2 తాండవం పూర్తి చేయడం ఆలస్యం గోపీచంద్ సినిమా సెట్స్ మీదకు వెళ్లబోతుందట. ఐతే ఈ సినిమాను ఈ నెల 24న ముహూర్త కార్యక్రమాలు జరుపుతారని తెలుస్తుంది. వీర సింహా రెడ్డి ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్‌తో తెరకెక్కించిన గోపీచంద్ ఈసారి బాలయ్యతో హిస్టారికల్ టచ్ ఉన్న కథతో వస్తున్నాడట. స్క్రిప్ట్ కూడా బాగా వచ్చిందని టాక్. ఈ సినిమాకు టెక్నికల్ టీం కూడా భారీ ప్లానింగ్ ఉందట. కాంతారా సినిమాకు పనిచేసిన కెమెరా మెన్ ఎస్. కాశ్యప్‌ని బాలయ్య సినిమాకు సెలెక్ట్ చేశాడట గోపీచంద్ మలినేని. గోపీచంద్ రీసెంట్‌గా సన్నీ డియోల్‌తో జాత్ సినిమా చేసి సూపర్ హిట్ కొట్టాడు. ఇప్పుడు బాలయ్యతో హిస్టారికల్ టచ్ ఉన్న కథతో మరోసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేయబోతున్నాడు.

ఈ సినిమా ఈ ఇయర్ ఎండింగ్ సెట్స్ మీదకు వెళుతుందట. నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. గోపీచంద్ మేకింగ్ మీద సూపర్ కాన్ఫిడెంట్‌గా ఉన్న బాలకృష్ణ ఈ సినిమాను ఫ్యాన్స్‌కి ఒక స్పెషల్ ట్రీట్ ఇచ్చేలా ప్లాన్ చేయాలని అనుకుంటున్నారట. బాలకృష్ణ అఖండ 2 తాండవం సినిమా కూడా పాన్ ఇం డియా వైడ్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. అఖండ సినిమా తెలుగు వెర్షన్ మాత్రమే రిలీజ్ కాగా ఆ సినిమా హిందీ డబ్బింగ్ యూట్యూబ్‌లో సూపర్ హిట్ అయ్యింది. అందుకే అఖండ 2ని నేషనల్ వైడ్‌గా ఒకేసారి రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. బాలయ్య గోపీచంద్ మలినేని ఈ కాంబో సినిమాలో చాలా సర్ ప్రైజ్‌లు కూడా ఉంటాయట. ఈ సినిమాతో ఫ్యాన్స్‌కి తన డైరెక్షన్‌లో ఒక నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించేలా ఉండాలని గోపీచంద్ ప్లాన్ చేస్తున్నాడు. ఇక ఈ సినిమాతో పాటు బాలయ్య ఆదిత్య 999 సినిమా కూడా సెట్స్ మీదకు తీసుకెళ్లే ప్రయత్నాల్లో ఉన్నారు.

# సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ముఖ్యమంత్రి పరిష్కారం చూపారు : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## - సార్వగడ్డ రిజర్వాయర్ రెండేళ్లలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు - విజయనగరం జిల్లాలో భారీ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తామన్న ముఖ్యమంత్రి - ఘనంగా పైడితల్లి అమ్మవారి పండుగ నిర్వహిస్తాం



**విజయనగరం/గజపతినగరం, (రాజధాని వార్తలు):** దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి అవగాహనతో ఈ ప్రాంత సమస్యలపై పరిష్కారం చూపుతూ మాట్లాడారని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 16 నెలలుగా ప్రతినెల ఒకటో తేదీన పేదల దినోత్సవం పేరుతో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తూ పేదల జీవన స్థితిగతులు తెలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం దిశగా ముఖ్య మంత్రి అడుగులు వేస్తున్నారని, ఇదే క్రమంలో ఈ నెల ఒకటో తేదీన దత్తి గ్రామంలో పర్యటించడం సంతోషించదగ్గ విషయం అని, ఆ ప్రాంత ప్రజలు ఆనందోత్సాహాలతో ముఖ్య మంత్రి పర్యటనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని ఆయన చెప్పారు. ఎన్నో ఏళ్లుగా సార్వగడ్డ మినీ రిజర్వాయర్ అపరిష్కృతంగా ఉందని, దానికి ముఖ్యమంత్రి పర్యటన ద్వారా పరిష్కారం లభించిందని, సార్వగడ్డ మినీ రిజర్వాయర్ శాంక్షన్ చేయడం ద్వారా ఆ ప్రాంతంలో సాగునీటికి, తాగునీటికి పరిష్కారం చూపే దిశగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టు ఎంతో చిన్న ప్రాజెక్టు అయినప్పటికీ ఆ ప్రాంతంలో చాలా కీలక మైందని, ఎక్కువ ఉపయోగంగా ఉంటుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ పర్యటనలో తారకరామ తీర్ధ సాగర్, తోటపల్లి రిజర్వాయర్ కుడికాలువ తదితర ప్రాజెక్టులకు త్రికరణ శుద్ధితో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. భూగర్భ జలాల మట్టం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలియజేశారు. విజయనగరం జిల్లాలో భారీ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని మంత్రి శ్రీనివాస్ చెప్పారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉద్యోగ, ఉపాధి, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఊతం లభిస్తుందని, ఇష్టదైవాన్ని సందర్శించే అవకాశం కలుగుతుందని పలువురు మహిళలు ఆనందంతో ఉన్నారని ఆయన అన్నారు. స్త్రీశక్తి అమలు చేయడం ద్వారా ఆటో డ్రైవర్లకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో ఎన్నికలలో హామీ ఇవ్వనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రూ. 436 కోట్లు ఖర్చు చేస్తూ, 2,90,669 మంది ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా, ఒక్కో డ్రైవర్‌కు రూ. 15000 జమ చేశామని ఆయన చెప్పారు. ఈ ఏడాదిలో శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ ఘనంగా జరుగుతుందని, ప్రతి సంవత్సరం కన్నా ఈ ఏడాది మిన్నగా జరుగుతుందన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. ఈ పండుగలో అందరినీ భాగస్వాములు చేయడం ద్వారా ప్రజల్లో భక్తిభావాన్ని పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన చెప్పారు. సుమారు నాలుగు కోట్ల రూపాయలు ఈ వేడుక కోసం ఖర్చు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ ద్వారా పండుగకు రూ. 50 లక్షలు, యూత్ ఫెస్టివల్ ద్వారా మరో రూ. 50 లక్షలు, సరస్ ఎగ్జిబిషన్ కోసం రూ. కోటి ఖర్చు చేస్తున్నామని, వివిధ కార్యక్రమాల కోసం మిగిలిన మొత్తాన్ని ఖర్చు చేస్తున్నామని అన్నారు. గత రెండు రోజులుగా జిల్లాలో ఈదురు గాలులు, అకాల వర్షాల వల్ల విద్యుత్ శాఖకు చెందిన విద్యుత్ లైనులకు పలు ప్రాంతాలలో నష్టం జరిగిందని, దాదాపు ఇప్పటికే వాటన్నిటినీ రిపేరు చేసి విద్యుత్ సప్లైని పునరుద్ధరించటం జరిగిందని చెప్పారు. జిల్లాలో పంట నష్టంపై గణాంకాలను అధికారులు సేకరిస్తున్నారని, ఇందుకు సంబంధించిన వివరాలు ప్రభుత్వానికి తెలియజేయాలని ఆదేశించామని, ఎక్కడైనా పంట నష్టం జరిగితే తగిన నష్టపరిహారం అందజేస్తామని మంత్రి తెలియజేశారు. వెనుకబడిన దత్తి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరగటం, ముఖ్యమంత్రి అనేక సమస్యలకు పరిష్కారం చూపించిన నేపథ్యంలో దత్తి గ్రామ ప్రజలు, దత్తిరాజేరు మండలం, జిల్లా అధికార యంత్రంగా తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.

# ఆటో డ్రైవర్‌ల సేవలో పథకంతో ఆటో డ్రైవర్లకు భరోసా ఇచ్చిన విజనరీ నాయకుడు చంద్రబాబు



## - ఆటో సోదరులకు ఆర్థిక భరోసా కల్పించిన సీఎం - ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగు నింపిన కూటమి ప్రభుత్వం - జగన్ రెడ్డి పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వ భరోసా : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

**విశాఖపట్నం, గాజువాక, (రాజధాని వార్తలు):** గాజువాకలోని 71వ వార్డు శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో నిర్వహించిన "ఆటో డ్రైవర్‌ల సేవలో" కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విన్నూతమగా ఆటో నడుపుతూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ డ్రైవర్లు పెద్ద ఎత్తున హాజరై పల్లా శ్రీనివాసరావుకి ఘన స్వాగతం పలికారు. మంగళవాయిద్యాలు, డప్పులు, బాణాసంచా మధ్య కళ్యాణ మండపం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. "పల్లా జిందాబాద్!" అంటూ నినాదాలు మార్మోగాయి. పూలమాలలు, కండువాలతో ఆటో యూనియన్ ప్రతినిధులు పల్లా శ్రీనివాస్‌ని సత్కరించి, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఆటో యూనియన్ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు వివరించాను. ఆ ప్రతిఫలం ఇవాళ కనిపిస్తోంది. సీఎం ఆటో సోదరులందరికీ సంవత్సరానికి 15,000 ఆర్థిక సహాయం అందించే 'ఆటో డ్రైవర్‌ల సేవలో' పథకాన్ని అనంతపురంలో జరిగిన "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" మహాసభలో ప్రకటించడం, ఈరోజు ప్రారంభించడం నిజంగా చారిత్రాత్మక నిర్ణయం. ఇది తెలుగుదేశం పార్టీ కార్మికుల పట్ల చూపించే మానవత్వానికి ప్రతీక" అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సొంత ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లను గుర్తించి మొత్తం 2,90,234 మందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం 435.35 కోట్ల నిధులు కేటాయించడం విశేషం. ఒక్కో డ్రైవర్‌కు ఏడాదికి 15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది. ఇందులో 2.64 లక్షల ఆటో డ్రైవర్లు, 20,072 ట్యాక్సీ డ్రైవర్లు, 6,400 మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు లబ్ధిదారులుగా ఉన్నారు. ఈ పథకం వల్ల మన గాజువాక లో సుమారుగా 12000 ఆటో సోదరుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగనుంది అని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇవ్వకపోయినా, ఆటో డ్రైవర్ల సమస్యలను సీరియస్‌గా తీసుకుని, వారి కోసం పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గత జగన్ రెడ్డి పాలనలో ఆటో డ్రైవర్లు తీవ్ర నిర్లక్ష్యానికి, అవమానానికి గురయ్యారు. ఇంధన ధరల పెరుగుదల, పన్నుల భారాలు, జరిమానాల ఒత్తిడి, పోలీసుల వేధింపులు ఇవన్నీ కలసి వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టాయి. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం వారిని ఆదుకునే దిశగా ధైర్యవంతమైన అడుగు వేసింది. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు, ఆటో సోదరుల జీవన ప్రమాణాలను మార్చే సంక్షేమ విప్లవానికి నాంది అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం, ఏ కూలీ, కష్టజీవి కుటుంబం నిరాశలో ఉండదు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, మానవతా దృక్పథం వల్లే 'ఆటో డ్రైవర్ సేవలో' వంటి పథకాలు వాస్తవ రూపం దాలుస్తున్నాయి. ఇదే ప్రజా పాలనకు, మన కూటమి ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనం అని కొనియాడారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండండి

## - సిపిఐ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు పిలుపు





**చర్ల, (రాజధాని వార్తలు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ. సర్పంచ్ అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా సిపిఐ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం చర్ల స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నాని పెల్లి భద్రం అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో. సిపిఐ శ్రేణులు. ఎంపీటీసీ. సర్పంచి. స్థానాలలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని, పార్టీ బలంగా ఉన్న ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల్లో సిపిఐ అభ్యర్థులు పోటీ చేస్తారని, సిపిఐలో పోటీ చేసే ఆశావాహులు అభ్యర్థులు ఉన్నారని పార్టీ నిర్ణయం మేరకు సిపిఐ అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు మిత్రపక్షంగా ఉండే పార్టీతో ఒత్తులు పెట్టుకునే అవకాశం కూడా ఉందన్నారు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నుప పోతయ్య సీనియర్ నాయకులు నూప తిరుపతిరావు సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పాలవంచ రామారావు మండల సహాయ కార్యదర్శి సల్ల లక్ష్మీనారాయణ కోటి ముత్యాలరావు మండల కార్యవర్గ సభ్యులు పాలెం సత్యనారాయణ కల్లూరి సీతారాములు మోట్ల రాజు ఉప్పులూరి నాగరాజు కోట శంకర్ కోడి రెక్కల రాజారావు మడకం నానాజీ కట్టం నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పోడియం ఆదిలక్ష్మి దబ్బా శంకర్ నూప కన్నారావు మల్లన్న నాగేశ్వరరావు ఎస్కే జాకీర్ హుస్సేన్ ఎస్.కె ఖాజా నుప రాము గుండి సమయ దబ్బా నాగేశ్వరరావు నూప మోతీరు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ శిబిరంలో "ఐక్యత - క్రమశిక్షణ" పై ప్రేరణాత్మక సదస్సు






**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌సీసీ సంయుక్త వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా ఐక్యత మరియు క్రమశిక్షణ అనే అంశంపై స్ఫూర్తిదాయక, ఆత్మవిశ్వాసభరిత సదస్సు నిర్వహించారు. సీతం డైరెక్టర్, ప్రసిద్ధ విద్యావేత్త, మోటివేషనల్ స్పీకర్, కార్పొరేట్ ట్రైనర్ డా. మజ్జి శశిభూషణరావు ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరై సుమారు 600 మంది ఎన్‌సీసీ క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్‌సీసీ మోటో అయిన ఐక్యత మరియు క్రమశిక్షణ సారాన్ని ఆయన ప్రత్యేక శైలిలో వివరిస్తూ, టీమ్‌వర్క్, కేరెక్టర్ బిల్డింగ్, రెసిలియెన్స్ వంటి గుణాలు భవిష్యత్ నాయకత్వ నిర్మాణానికి ఎంత ముఖ్యమో ఉదాహరణలతో వివరించారు. ఆసక్తికరమైన మేనేజ్‌మెంట్ గేమ్స్, ప్రేరణాత్మక చర్చలతో క్యాడెట్లలో ఉత్సాహాన్ని నింపారు. కార్ప్స్ అనే పదంలోని మౌనాక్షరాలు పి మరియు ఎస్ ప్రతీ క్యాడెట్‌లోని అజ్ఞాత బలం, క్రమశిక్షణకు సంకేతమని ఆయన ఆకర్షణీయంగా వివరిస్తూ, గొప్ప నాయకుల జీవిత సంఘటనలతో విద్యార్థులను ఉత్తేజ పరిచారు. క్రమశిక్షణను జీవిత విధానంగా, ఏకతను అతి పెద్ద శక్తిగా స్వీకరించమని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. శిబిర నిర్వాహకులు ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, బాధ్యతాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ కమాండెంట్ కల్నల్ థపస్ మండల్, సుబేదార్ అలేతి చంద్రరావు, ఎన్‌సీసీ అధికారులు కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ ప్రసాంత్, లెఫ్టినెంట్ కృష్ణకిశోర్, సి.ఎస్.ఓ సత్యనారాయణ, యూనిట్ అధికారులు, అనేకమంది క్యాడెట్లు పాల్గొన్నారు.

# 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు

**చేజర్ల, (రాజధాని వార్తలు):** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా నేర్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొల్లప నాయుడుపల్లి 1 అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులందరినీ హాజరుపరచి, గర్భవతులు, బాలింతలు మరియు పిల్లలకు అందించవలసిన పోషకాహారం గురించి తెలియపరుస్తూ, చిరుధాన్యాలు, ఆకుకూరలు పాలు, గుడ్లు, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాల సంజీవిని కిట్టు, పిల్లలకి ఇచ్చేటువంటి బాలామృతం ఇవన్నీ ఏ విధంగా వాళ్ళు పోషక విలువలు పోకుండా తయారు చేసుకొని తినవచ్చునని, వీడియోల రూపంలో తయారు చేసుకునే విధానాన్ని తల్లులందరికీ తెలియజేస్తూ ప్రతి తల్లి రక్తహీనత లేకుండా పోషక విలువలు ఉన్నటువంటి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపా రు. అంగన్వాడీ కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తూ పూర్తి విద్య అవగాహనతో ప్రాథమిక పాఠశాలకు వెళ్లేటట్లు పిల్లలందరి పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని అలాగే అంగన్వాడీ సర్వే పరిధిలో ఉన్నటువంటి ప్రతి బిడ్డను కూడా అంగన్వాడీ కేంద్రానికి పంపించవలెనని సీడీపీఓ సునీలత తెలియజేశారు.

ఈ కార్యక్రమం నందు సిడిపిఓ పి సునీలత, సూపర్వైజర్ ఎం పద్మ, ఎమ్ ఎల్ హెచ్ పి మాధురి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవస్థానం పాలక మండలి నియామకంతో టిడిపి కాపు - బీసీ నేతల్లో అసంతృప్తి

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యుల నియామకంలో టిడిపి కి చెందిన కాపు నేతల్లో ఒకరి కూడా అవకాశం లభించకపోవడంతో టిడిపి కాపు నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

అయితే జనసేనలో పగడాల మురళి, దండి రాఘవయ్య, బిజెపి నుంచి కోలా వైశాలీలు సభ్య లుగా నియమితుల కాగా వారందరూ కాపు నేతలే కావడం విశేషం. దీంతో తెలుగుదేశం పార్టీలోని కాపు నేతలు, బిసీ నాయకులు తీవ్ర మనస్తాపంతో వున్నారు. ఇప్పటికే చైర్మన్ పదవి ఆశించిన చెంచయ్య నాయుడు అసంతృప్తితో ఉండగా తాజాగా పట్టణ టిడిపి బిసి నాయకులు, కాపు నేతలు తీవ్ర అసంతృప్తితో వున్నారు.

కాగా జనసేన, బిజెపి నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ వున్నారు. అసంతృప్తితో వున్న నాయకులను స్థానిక ప్రజాప్రతినిధి ఎలా ఓదార్చుతారో వేచి చూడాల్సిందే.

# బడుగు భాస్కర్ జోగేష్ కవిత్వంలో సౌందర్య దృష్టితో పాటు సామాజిక వాస్తవికత



**అమలాపురం, (రాజధాని వార్తలు):** స్వీయానుభూతితో, సహానుభూతితో బడుగు భాస్కర్ జోగేష్ రాసిన కవిత్వంలో సౌందర్య దృష్టికి ఎంత ప్రాధాన్యం ఇచ్చారో ప్రాపంచిక వాస్తవికత పట్ల ఎరుకతోనే ఉన్నారని కవి, రచయిత నామాడి శ్రీధర్ అన్నారు. కవి తన బాల్య, యౌవనకాలాల జ్ఞాపకాలతో పాటు సామాజిక ఘటనలు, రాజకీయ పరిణామాలను కవిత్వీకరించారని ఆయన ప్రశంసించారు. అమలాపురం బార్ అసోసియేషన్ భవనంలో శనివారం ఉదయం జరిగిన బడుగు భాస్కర్ జోగేష్ కవితా సంపుటి 'లిదియా పూలు సలామీ అఖాతం' ఆవిష్కరణ సభలో ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి, సభకు అధ్యక్షత వహించారు. అమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది సి.హెచ్.అజయ్ కుమార్ సభలో గౌరవ అధ్యక్షులుగా పాల్గొన్నారు. కవి మాతృమూర్తి ఈశ్వరమ్మ తొలి ప్రతి స్వీకరించారు. ప్రధాన వక్త, కవి, సాహిత్య విమర్శకులు సుంకర గోపాల్ మాట్లాడుతూ 'లిదియా పూలు సలామీ అఖాతం' కవిత్వ సంపుటిలో అనుభూతి భావుకత, సామాజిక పరిణామాల చిత్రీకరణ ఉంది. జీవితం పట్ల ఒక తాత్విక తార్కిక దృక్పథం ఉంది. గాఢత స్పష్టత ఉన్న అరుదైన కవి జోగేష్ అని కొనిఆడారు. వయోద్వేగాల ప్రకంపనను భాషగా మార్చడంలో కవి విజయవంతం అయ్యారని వివరించారు. మరొక వక్త, కవి, రచయిత అవధానుల మణిబాబు మాట్లాడుతూ జోగేష్ ప్రతి కవితా ఆవరణలుగా విస్తరించి ఉంటుందని అన్నారు. పైకి ప్రస్ఫుటంగా కనిపించే భావం మాత్రమే కాక అంతర్లీనంగా చెప్పిన సంగతులకోసం ఏకాగ్రతతో చదవాల్సిన కవిత్వం ఇదని తెలిపారు. తనదైన శైలి,శిల్పం, శబ్దాలతో ఎంచుకున్న అంశాన్ని అద్భుత కవితగా మలచే ఇంద్రజాలం ఈ కవిలో ఉందని ప్రశంసించారు. చదివిన తర్వాత మననం చేసుకుంటే కవితలలో సన్నివేశం పాఠకులకు దృశ్యమానం అవుతుందని వివరించారు. ప్రతి కవితలో ఆయన విస్తృత అధ్యయనం కనిపిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, రచయితలు మధునాపంతుల సత్యనారాయణ మూర్తి, దాట్ల దేవదానం రాజు, కొందూరి రామరాజు, ఎమ్మెస్ సూర్యనారాయణ, మిరప మహేష్, మోకా రత్నరాజు తదితరులు ఆత్మీయ వచనాలు చెప్పారు. కవి బడుగు భాస్కర్ జోగేష్ తన కవిత్వ నేపథ్యాన్ని వివరించారు. ఈ సభలో నుంచే నాగ సత్యనారాయణ, మధునాపంతుల చలపతి, ముక్కామల చక్రధర్, చెల్లి రవి, గౌరవ్, ముత్యాల శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాదులు డి.బి.లోక్, ఎండి. అజామ్. అడపా ప్రసాద్, నంబూరి మూర్తి, కుడిపూడి అశోక్, వనుము చంద్రశేఖర్, నందెపు చిన్న, నందిక శ్రీనివాస్ డి.చిరంజీవి, దొమ్మేటి వెంకటేశ్వరరావు, సంసాని సుధాకర్ సాహిత్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# గజపతినగరంలో "ఆటో డ్రైవర్ల సేవలో" మంత్రి

## - కొండపల్లి శ్రీనివాస్ సూచనల మేరకు గజపతినగరంలో "ఆటో డ్రైవర్ల సేవలో"





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో "ఆటోడ్రైవర్ల సేవలో" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎం.ఎస్.ఎం.ఈ, సర్ప్, ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ సూచనల మేరకు శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏ.ఎం.సీ చైర్మన్ పీ.వీ గోపాలరాజు విలేకరులకు తెలియజేశారు. ముందుగా గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి గజపతినగరం రైల్వే స్టేషన్ వరకు - రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం డి.సి.సి.బి చైర్మన్ కిమిడి నాగార్జున, కూటమి నాయకుల ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ జరిగింది. ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా ఈ ర్యాలీకి తరలి వచ్చి కూటమి ప్రభుత్వంపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ర్యాలీ అనంతరం శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. సభలో ప్రసంగించిన కూటమి నేతలు ఆటో డ్రైవర్ల సేవలో పథకం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ప్రభుత్వం చేసిన ఈ ఆర్థిక సహాయం ఆటో డ్రైవర్లకు ఎంతో ఉపయోగకరం అని వారు అన్నారు.

ఈ పథకం ద్వారా ప్రభుత్వం 15,000/- రూపాయల ఆర్థిక సాయం చేయడం పట్ల ఆటో డ్రైవర్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, ఏఎంసీ చైర్మన్ గోపాల రాజు, మాజీ మంత్రి- జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ, మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, బిజెపి నాయకురాలు రెడ్డి పావని, జనసేన ఇన్‌చార్జ్ మర్రపు సురేష్, గంట్యాడ, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కరరావు, చంద్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెను ప్రమాదం నుంచి బయటపడ్డ చిన్నారులు

## - ఎప్పటికప్పుడు చిన్నారుల పరిస్థితిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ - కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, ఇతర డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించాలని తెలిపిన వంశీ






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జాలరి పేట పిల్లా అప్పయ్యమ్మ సంఘం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం చిన్నారులు చేరుకొన్న నేపథ్యంలో పక్కనే వంట జరుగుతున్న ప్రాంతంలో అనుకోని సంఘటన జరిగి వేడి నీళ్లు 15 మంది పిల్లలు మరియు మహిళలపై పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన జరిగిన వెంటనే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణి మరియు సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందజేయాలని తెలిపారు. చిన్నారులకు అందుబాటులో ఉండేలా డాక్టర్స్‌లో మరియు అధికారులకు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని స్థానిక నేతలకు తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సమావేశం నిమిత్తం విజయవాడలో ఎమ్మెల్యే వున్న విషయం విధితమే. ప్రస్తుతం చిన్నారులు కేజీహెచ్ ఎమర్జెన్సీ వార్డ్‌లో చికిత్స పొందుతున్నారు.



# చుంచుపల్లి మండల జడ్పీటీసీ బరిలో రాయల

## - క్రియా రాజకీయాలలో అపారమైన అనుభవం కలిగిన వ్యక్తి శాంతయ్య

## - సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన రాయల





**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** కొత్తగూడెం నియోజకవర్గం ఈ రోజు డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్యకర్తల సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గంలో గల మండలాల వారిగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వేడు నంబర్స్‌గా పోటీ చేసేవారి అప్లికేషన్స్ సేకరణలో భాగంగా ఈ రోజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య చుంచుపల్లి మండల నుండి జడ్పీటీసీ అభ్యర్థిగా నిలబడటానికి కాను అప్లికేషన్ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ మరియు డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్యకు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో శాంతయ్య మాట్లాడుతూ 1989 నుండి కూడా కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అనాడు నుండి కూడా ఇప్పటి వరకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని, ఇప్పటి వరకు కూడా ఒక సామాన్య కార్యకర్తగానే పార్టీలో కొనసాగుతున్న కానీ ఏనాడు కూడా ప్రజా ప్రతినిధిగా పోటీలో పాల్గొన లేదు. 1998 ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా పనిచేశాను. 2018 నుండి 2024 వరకు కొత్తగూడెం నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులుగా కొనసాగాను. 2022 సం. పిసిసి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌గా ఏ బ్లాక్ ఎస్సీ అసెంబ్లీ ఇంచార్జ్‌గా కూడా సేవలందించాను, పిసిసి పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమములో 45 వేల సభ్యత్వాలు కొత్తగూడెం నియోజకవర్గంలో చేయడానికి రేయిబగళ్ళ కష్టపడి పనిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా సభ్యత్వాలు చేయడంలో భాగస్వాముడినైనాను 2014 నుండి 2023 ఎన్నికల వరకు కూడా వీరోచితంగా పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించాను అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను చేస్తున్న మోసాలు మాయమాటలు అరాచకాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొంటూ కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాను అనేకమైన ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరిగింది అనాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసులు ఇప్పటికీ నా మీద పది కేసులు ఉన్నాయి ఇప్పటికీ కూడా కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్న ఇన్ని జరిగిన కానీ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీకి కట్టుబడి ఉన్నామని అధిష్టానం నన్ను గుర్తించి చుంచుపల్లి మండల జెడ్పీటీసీ టికెట్ నాకు అవకాశం కల్పించి ఇస్తే నా యొక్క గెలుపు అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని రాయల శాంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, సిరంగి శ్రీనివాస్, పక్రోద్దీన్, ఫయజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఆఫ్ ఇండియా వారిచే తీసుకోబడిన ఫోటో ఫ్రేమ్‌ను, మెడల్‌ను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ : భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి






**భద్రాచలం, (రాజధాని వార్తలు):** కేరళ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన డి.వి.శంకర్ రావు అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు బైపాస్ సర్జరీ అయినా కూడా లెక్క చేయకుండా, ఆరు నెలల అనతి కాలములోనే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్‌లో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది. ఈ రెండు రికార్డ్స్‌ను బెస్ట్ ఆఫ్ ఇండియా వారు అధికారికంగా గుర్తించి వాటిని పోస్టు ద్వారా పంపడం జరిగింది. వాటిని ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో బైపాస్ సర్జరీ లెక్క చేయకుండా చేసి రికార్డులను సాధించడం మన జిల్లాకి మన రాష్ట్రానికి, గర్వకారణమని అంతేకాకుండా ఆయన్ను చూసి యువత కానీ ఆయన వయస్సు వాళ్ళు గాని ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా డివి శంకర్రావు కోచ్ జివి రామిరెడ్డిని అభినందించడం జరిగింది.

# తుఫాన్ నష్టాల అంచనాలను సాయంత్రానికే పంపాలి

## - సూపర్ జి.ఎస్.టి కాంపెయిన్ షెడ్యూల్‌ననుసరించి చేయాలి

## - టెలికాన్ఫెరెన్సులో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి

**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాలను, రహదారులు, విద్యుత్ తదితర నష్టాలను అంచనా వేసి శనివారం సాయంత్రంలోగా పంపాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఎటువంటి వివాదాలకు తావు లేని, ఖచ్చితమైన, పారదర్శకమైన అంచనాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవాలను పంపాలని సూచించారు. శనివారం ఉదయం కలెక్టర్ యూరియా సరఫరా, భారీ వర్షాలు, జి.ఎస్.టి కాంపెయిన్ తదితర అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరాపై వ్యవసాయ శాఖ అధికారుల నుండి అభిప్రాయాన్ని తీసుకున్నారు. సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. సూపర్ జి.ఎస్.టిపై ఏ రోజు షెడ్యూల్ ఆ రోజు పాటించాలని సూచించారు. కార్యక్రమాల వివరాలను వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ టీ.సిలో జె.సి సేధు మాధవన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# వైభవంగా గొడ్డటిపాలెంలో సింహ వాహన ప్రతిష్ఠ





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, కరప మండలం, గొడ్డటిపాలెం శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి ఆలయంలో సింహ వాహన ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దెయ్యాల ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. యర్రంశెట్టి రుద్రయ్య చిన్న కుమారుడు యర్రంశెట్టి రాజు, వీర వెంకట సత్య వేణి దంపతులు ఉదయం 8 గంటలకు హెూమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి సింహవాహన ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పంతులు సూర్యనారాయణ, గ్రామ పురోహితుడు కలనాథ భట్ల సాయి శర్మల ఆధ్వర్యంలో అర్చనలు, హెూమాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

గ్రామ ప్రజల సహకా రంతో ఆలయ అభివృద్ధి కమిటీ తరపున అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయనున్నట్లు సభ్యులు తెలిపారు. భక్తులంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ వేడుకల్లో యర్రం శెట్టి, కశిలంక కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరంరెడ్డి ముత్యాలరావు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్త్రీ నిధి అవకతవకలపై విచారణ

## - యానిమేటర్ అవినీతి లక్షల్లో గుర్తింపు





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం పండ్రవాడ గ్రామం మహిళా సంఘాలలో స్త్రీ నిధిలో అవకతవకలు ఒక నెల ఎక్కువ కట్టించుకున్నారంటూ ఒక సంఘానికి చెం దిన మహిళా పిజిఆర్‌లో ఫిర్యాదు చేసారు. గ్రామంలో యానిమేటర్ గా పనిచేస్తున్న కొప్పుశెట్టి రామతులసి మహిళా సంఘాల స్త్రీ నిధి సొమ్ముకు సంభందించి పలు గ్రూపుల సభ్యులను మభ్యపెట్టి అదనంగా వసూళ్లు చేపట్టిన విషయమై ఫిర్యాదు చేయగా అవక తవకలపై గ్రామంలో విచారణ చేపట్టారు. ఏపీ ఎం సి హెచ్ జగదీశ్వరి గ్రామంలో సంఘాల వద్ద పర్య టించి వారినుంచి వివరాలు రాబట్టారు. దానిలో యానిమేటర్ నుంచి లక్షల్లోనే రికవరీ జరగాలంటూ అధికారులు గుర్తించారు. ఒక్కొక్క నెల అదనంగా సంఘాల నుంచి డబ్బులు వసూల్ వసూలు చేసినట్టు విచారణలో గుర్తించినట్టు తెలిసింది.

ఒక గ్రూపుకు తీసుకున్న ఋణం మొత్తం వేరే వేరే గ్రూపుల్లో సభ్యుల పేర్లతో వేరే సభ్యులకి ఇవ్వడం వంటి అవకతవకలు గుర్తించారు.

దీనిపై తదుపరి చర్యలకు ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తున్నట్టు ఏపీఎం జగదీశ్వరి తెలిపారు.

# ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలి



**గూడూరు, (రాజధాని వార్తలు):** రాజ్యాంగానికి విరుద్ధంగా చేసిన ఎస్సీ వర్గీకరణ బిల్లుతో ఎస్సీలకు అన్యాయం జరిగిందని ఎస్సీలకు 20 శాతం అదనంగా రిజర్వేషన్ పెంచాలని మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మిజూరు మాధవ్‌లు కేంద్ర సామాజిక సాధికార మంత్రి రామ్‌దాస్ అద్వాలేను కోరారు. శనివారం తిరు పతిలో ఓ ప్రత్యేక సమావేశానికి విచ్చేసిన ఆర్పీఐ పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర సామాజిక, సాధికారిక మంత్రి "రాందాస్ అద్వాలేను మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్, రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ ప్రధాన కార్యదర్శి వెంట్రపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేంద్ర మంత్రిను మర్యాదపూర్వకంగా కలసి రాజ్యాంగానికి విరుద్ధంగా చేసినటువంటి వర్గీకరణ వలన మాల జాతికి జరుగుతున్న అన్యాయంను, ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలని, దళిత క్రిస్టియన్స్‌కి ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలని, క్రిమిలేయర్ రద్దు చేయాలని, ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని ఆయనకు వివరించి, ఆయనకు లిఖిత పూర్వకమైన వినతిపత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి జాతీయ స్థాయిలో చర్చించి తగు న్యాయం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పాల మల్లికార్జున్ మహర్, పనబాక హేమంత్, టి.క్రాంతికుమార్, మీజూరు నవీన్ స్టాలిన్, దార్ల ఏడుకొండలు, తిపలపూడి గిరి పాల్గొన్నారు.

# లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌కు "ఆటో డ్రైవర్ల సేవ" పథకాన్ని అందించాలి

**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్సులు కలిగి ఉన్న నిరుపేద ఆటో డ్రైవర్ అన్నలందరికీ "ఆటో డ్రైవర్ల సేవ"లో పథకాన్ని ప్రతి ఒక్కరికూ అందజేయాలని సి.ఐ.టి.యు ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి రమణయ్య శని వారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆటో డ్రైవర్లు ఇతర రవాణా రంగ కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అధిక పెనాల్టీలను విధించేందుకు తీసుకువచ్చిన జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆటో క్యాబ్ డ్రైవర్లు దాదాపుగా 12 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వం శనివారం రోజు విడుదల చేసిన "ఆటో డ్రైవర్ సేవ" పథకంలో 2,90,669 వేల మందికి ఇవ్వడం జరిగిందని. కొద్ది మంది వాహన యజమానులకు మాత్రమే లబ్ధి చేకూర్చడం జరిగిందని, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వాహన మిత్ర అమలు చేయాలని తెలియ చేశారు. బ్యాటరీ చార్జింగ్ ఆటోలను తమ ఇంటి వద్ద చార్జింగ్ పెట్టుకుంటారని వారికి కరెంటు బిల్లు 300 యూనిట్లు దాటి వస్తుందని, అటువంటి వాహనా లను వినియోగించే డ్రైవర్లకు 300 యూనిట్లు కరెంట్ బిల్లు పరిమితి వల్ల నష్టపోతున్నారని, వెంటనే కూటమి ప్రభుత్వం వారిని సరిచేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర సంక్షేమ పథకాలలో సైతం అనేక షరతులు విధించడం వల్ల లబ్ధి దారుల సంఖ్యను ఉద్దేశపూర్వ కంగా తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తూ ఉందని, వాహనదారులు దరఖాస్తులు చేసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆటో సంఘాలు గడువు పెంచాలని కోరినప్పటికీ కూటమి ప్రభు త్వం అవకాశం ఇవ్వలేదని, "ఆటో డ్రైవర్ల సేవ" లో పథకాన్ని పొందేందుకు విధించిన షరతులను ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan